# ఏదో ఏదో Yedo Yedo Lyrics in Telugu

ఏదో ఏదో ఏదో జరిగెనే ఎద లోపలా
ఏవో ఏవో కలలు విరిసెనే
నిన్నా మొన్నా లేనే లేదిలా అరె ఏంటిలా
ఉన్నట్టుండి ముంచేసావిలా

మనసే ముసుగును తీసే
అడుగులు వేసే బయటకి నీతోనే
కలిసే నిమిషము వణికే పెదవులు
పలికే తకధిమి తందానే

ఏదో ఏదో ఏదో జరిగెనే ఎద లోపలా
నీలో నాలో ఏదో జరిగెనే
నిన్నా మొన్నా లేనే లేదిలా అరె ఏంటిలా
ఉన్నట్టుండి ముంచేసావిలా

నింగీ నేలా నీలా నాలా
కలిసాయేమో అన్నట్టు ఉందే
ఆగీ మోగే గుడిలో గంటా
ఎద చప్పుడునే లెక్కిస్తూ ఉందే

మేఘాల పోలికా నా గుండెకంటెనేమో
మరి నిన్ను చూడగా మెరిసే
ఓ చల్లగాలిలా నీ చూపు తాకెనంటే
అది వాన చినుకులా కురిసే

ఏదో ఏదో ఏదో జరిగెనే ఎద లోపలా
నీలో నాలో ఏదో జరిగెనే
నిన్నా మొన్నా లేనే లేదిలా అరె ఏంటిలా
ఉన్నట్టుండి ముంచేసావిలా

నేనా కాదా నీతో నేనా
ఇది నిజమా నే భ్రమలో ఉన్నా నా
సీతాకోకా నేనైపోయా
నీ రంగుల్లో నే పడిపోయాకా

నీ ఊసు దాటని అలవాటు పోదు అసలు

Bharatlyrics.com

నీ కలను మోయగా కనులూ

నా వేలితో అలా సవరించుకుంటు కురులు
వేవేల నవ్వులే మొదలూ

ఏదో ఏదో ఏదో జరిగెనే ఎద లోపలా
ఏవో ఏవో కలలు విరిసెనే
నిన్నా మొన్నా లేనే లేదిలా అరె ఏంటిలా
ఉన్నట్టుండి ముంచేసావిలా.

*More Lyrics from* [*Khel Khatam Darwajaa Bandh*]

BHARAT lyrics